**కథ**

# సర్వలా



◆ శ్రీ చిత్తూరి కోటేశ్వరావు, ఐ.పి.యస్., ◆

## నిండు జరీ నీలం రంగు కంచిపట్టు చీరలో నిండు ముత్తయిదువులా వున్నామెనే తదేక దీక్షతో చూస్తున్నాడు పవన్.

ఆమె చెన్నకేశవుని ఆలయంలో ప్రదక్షిణం వేసి, దేవుడికి కొబ్బరికాయకొట్టి వచ్చి పవన్ పక్కనే కూర్చుంది.

అతను కళ్ళార్పకుండా ఆమె అందాన్నే చూస్తున్నాడు.

"ప్రసాదం..." అంటూ అతని చేతిలో కొబ్బరి ముక్క పెట్టింది.

"త్వరత్వరగా వెళ్ళిపోవాలి..." అంటూ అతను గారంగా మారాం చేశాడు.

గత మూడురోజులనుంచి ఇద్దరూ గదిలోంచి బయటకు రావడం ఇదే. అతనికి అదే లోకంలా అగుపిస్తోంది.

ఇంకా చూడవలసిన గుళ్ళు గోపురాలు చాలా వున్నాయి. ఆమెకు ఇంకా కొన్ని క్షణాలు అక్కడే ప్రశాంతంగా గడపాలని వుంది.

తిరిగి కాటేజికి చేరుకున్నారు.

అతని శృంగారం రోజు రోజుకు మరింత మొరటుగా వుంటోంది. వద్దని అతన్ని వారించ లేకపోతోంది. అలా అని భరించనూ లేకపోతోంది.

అతన్ని మందలించి త్వరగా వూరికి వెళ్ళిపోవాలని వుంది. కాని అతను అక్కడే ఇంకా పది రోజులు ఉండాలని మొరాయిస్తున్నాడు.

ఆమెకు అతడి ప్రవర్తన చికాకుగా వుంది.

"పవన్ రేపే మన ప్రయాణం. ఈ రోజుతో ఈ శృంగార లీలకు శ్రీకారం చుడుదాం..." బాత్‌రూమ్‌నుంచి వస్తూ స్థిరంగా అంది.

"ఆ..." అతని ముఖంలో రంగులు మారాయి. అతను తన దృష్టి కిటికీ వేపుకు మరల్చుకున్నాడు.

ఆమె అప్పటికే సామాను అంతా సర్దేసింది. వాచ్‌మాన్‌తో బృందావన్ ఎక్స్‌ప్రెస్‌లో తిరుగు ప్రయాణానికి టికెట్స్ రిజర్వు చేయించింది.

అవన్నీ గమనించిన పవన్ కోపంగా బయటకు వెళ్ళిపోయాడు.

అద్దంలో ఒక్కసారి తన ప్రతిబింబాన్ని చూసుకుంది. అక్కడక్కడ తల వెంట్రుకలు తెల్లబడ్డాయి. వయసు మీద పడుతున్నట్టు శరీరావయవాలన్నీ జారినట్టు కనిపించాయి.

● ● ●

**గత మూడు రోజులనుంచి ఇద్దరూ గదిలోంచి బయటకు రావటం ఇదే!**

● ● ●

పవన్ తనకన్నా పదేళ్ళు వయసులో చిన్నవాడు. అయినా తనే అతన్ని మొదట ప్రోత్సహించింది.

అతను చదువుకుని ఇంకా వృద్ధిలోకి రావాల్సినవాడు. నూనెలో చిక్కుకున్న దీపపు పురుగులా కామాగ్నిలో విలవిల కొట్టుకుపోతున్నాడు. అది తను సహించలేకపోతోంది.

ఒంటరిగా వున్నామెను గత జ్ఞాపకాలు వెంటాడి వేధిస్తున్నాయి.

★ ★ ★

ఆలయంలో పౌరోహిత్యం చేస్తున్న రంగావారికి రంగనాయకికి కలిగిన ఒక్కగానొక్క సంతానం లక్ష్మీసరస్వతి.

కుమార్తె జాతకచక్రాలు చూసి సరస్వతీ కటాక్షం వుందని లక్ష్మీకళ లేకపోయినా, తన కూతురికి ఇద్దరి ఆశీసులు కావాలనే ఇద్దరి పేరు కలిసివచ్చేలా నామకరణం చేశాడు.

ఆనందన్ వృత్తిరీత్యా ఒక సివిల్ ఇంజనీర్. అతను శ్రీరంగపట్టణం దగ్గరవున్న శివగంగాపురానికి ఉద్యోగ నిమిత్తం వచ్చాడు.

రోజూ దైవపూజ చేయాలనే కోర్కె అతనికి కలిగినా కలకగపోయినా ఆ పూజారి కూతురు లక్ష్మీ సరస్వతిని చూడాలన్న కోరికతో నిత్యం గుడికి వస్తున్నాడు.

పూజారి రంగావారికి అతని భక్తిశ్రద్ధల మీద

గౌరవాభిమానాలు పుట్టాయి. వివరికి అభిమానంతో అప్పుడప్పుడు అతన్ని భోజనానికి ఇంటికి పిలిచేవాడు.

సరస్వతీ కటాక్షంగల లక్ష్మి సరస్వతి పదవ తరగతిలో బంగారుపతకం సంపాదించింది. ఇక అక్కడితో చదువు ముగించి వివాహం చేసేయా అన్న ప్రయత్నంలో తండ్రి వున్నాడు.

అనుకోకుండా ఎం.ఎల్.గారి ప్రోద్బలంతో ఆ సంవత్సరమే ఆ వూరిలో జూనియర్ కాలేజీ స్థాపించడం జరిగింది. లక్ష్మి సరస్వతి పట్టుపట్టి కాలేజీలో చేరింది.

ఆమె ఎప్పుడూ తన తల్లి చెబుతున్న పతివ్రతల కథలు వింటుండేది.

జీవితంలో ఆమెకు తొలిగా పురుషుడితో పరిచయం ఒక్క ఆనందన్‌తోనే జరిగింది.

కాలేజీకి వస్తూ పోతూ వున్న ఆనందన్ తోటి పరిచయం పెరిగి ప్రణయం దాకా దారితీసింది. ఆమె అతనిమీద ఎన్నెన్నో ఆశలు పెట్టుకుంది.

**● ● ●**

**వయసు మీద పడుతున్నట్టు శరీరావయవాలన్నీ జారినట్టు కనిపించాయి.**

**● ● ●**

తన కలలో అతడిని శ్రీకృష్ణుడిగా ఆరాధించింది.

ఇంటర్ పరీక్షలు పూర్తి చేసిన లక్ష్మి సరస్వతికి ఆనందన్ సినిమా పుస్తకాలు అందజేసాడు. ఆ తారల అందాలను చూస్తున్నమెలో కొత్త ఆశలు జనించాయి. తానొక సినీస్టార్ కావాలనే కోరిక కలిగింది. ఆనందన్ ఆమె కోరికను నిజం చేస్తానని ప్రామిస్ చేశాడు.

పర్యవసానం వారిద్దరు తల్లిదండ్రులకి తెలియకుండా చెన్నకేశవుని ఆలయంలో దండలు మార్చుకుని వివాహం చేసుకున్నారు. ఒకరోజు రాత్రి గుట్టుగా మద్రాసు చేరారు.

నలుగురైదుగురు నిర్మాతలు ఆమె అందాన్ని చూసి ముగ్ధులయ్యారు. తదుపరి పిక్చర్స్‌లో ఛాన్స్ ఇస్తున్నట్టు చెప్పారు. కొందరు పాత్ర గురించి మాట్లాడాలంటూ గెస్టు హౌస్‌కి ఆహ్వానించారు.

వాళ్ళ ప్రవర్తనకి అసహ్యం వేసింది. ఇక జీవితంలో సినిమాలలో యాక్ట్ చేయాలన్న కోరిక చంపేసుకోవాలని నిర్ణయించుకుంది.

ఆనందన్ పరిస్థితి అగమ్యగోచరంగా అయింది. చేతిలోని డబ్బు అంతా హారతి కర్పూరంలా కరిగిపోయింది. లక్ష్మి సరస్వతి మెడలోని నగలు



# దర్శకురాలిగా 'ఆశాపరేఖ్'



ఒకనాటి ప్రముఖ నటీమణి 'ఆశాపరేఖ' దర్శకురాలిగా మారింది. ఆమె గుజరాతీ భాషలో టీ.వి. సీరియల్ 'జ్యోతి'కి తొలిసారిగా దర్శకత్వం వహించింది. ఇప్పుడు ఆమె అమితాబ్ బచ్చన్ సొంత సంస్థ టీ.వి. ఆసియా కోసం 'ఆశాకిరణ్' అనే హిందీ సీరియల్‌కి దర్శకత్వం వహించబోతోంది. బుల్లితెర మీద నుంచి, వెండి తెరమీదకు ఎప్పుడొస్తుందో!

కూడా ఒక్కొక్కటిగా అమ్మేసుకున్నాడు.

చివరిగా చేతికి మిగిలిన రెండు గాజులు తీసి ఆనందన్‌కిచ్చింది. దాంతో లాడ్జి బాకీ తీర్చి తనకు దూరపు బంధువైన గోపాలన్ ఇంటికి ఆమెను తీసుకువెళ్ళాడు ఆనందన్.

పరిస్థితిని అర్థం చేసుకున్న సరస్వతి తను చేసిన తప్పును తొందరలోనే గ్రహించింది.

ఆనందన్‌కి అప్పటికే పెళ్ళి అయిపోయిందని, అతనిప్పుడు ఇద్దరు పిల్లలకు తండ్రి అని తెలుసుకుంది.

లక్ష్మి సరస్వతి మౌనం ఆనందన్ భరించలేకపోతున్నాడు. మరోవేపు గోపాలన్ వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నాడు.

చివరికి ఒక అర్థరాత్రి తన అసలు రంగు చూపించి పారిపోయాడు.

దిక్కుతోచని స్థితిలో గోపాలన్ పంచనపడి వుంది లక్ష్మి సరస్వతి.

ఆమెకు తిరిగి తల్లి తండ్రులను ఆశ్రయించే ధైర్యం లేదు. ఆమె అంతర్యాన్ని గ్రహించిన గోపాలన్ ఆమెకు చక్కటి సలహా ఇచ్చాడు.

ఒక రెండేళ్ళు గడిచేప్పటికి లక్ష్మి సరస్వతి ఫ్రెంఛ భాషలో డిప్లొమా సంపాదించింది. అంతే కాకుండా అదే ఇన్‌స్టిట్యూట్‌లో ట్యూటర్ పోస్టు కూడా సంపాదించగలిగింది.

ఆరోజు గోపాలన్ దగ్గర శెలవు తీసుకుని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో చేరాలని నిర్ణయించుకుంది.

కాని గోపాలన్ వెలిబుచ్చిన కోరిక ఆమెను హతాశురాలిని చేసింది.

వారివురి మధ్య తండ్రి కూతుళ్ళకు వున్నంత వయసు వ్యత్యాసం వుంది. కాని గోపాలన్ తుచ్ఛమైన తన కోరికను బయటపెట్టాడు. ఆమె గత రెండు సంవత్సరాలుగా అతని ఇంటిలో వున్నందుకు ఆమె శరీరాన్ని తనకి అప్పగించి రుణం తీర్చుకుని వెళ్ళమన్నాడు.

అతని కోరిక తెలిసి మొదట ఖిన్నురాలైంది. తిరిగి అతను రెట్టించి అడగటంతో చిరునవ్వుతో ఆక్షణంలో అక్కడ నుంచి జారుకుంది.

గోపాలన్ ఆత్రుతగా బయటకు వెళ్ళాడు.

★ ★ ★

సమయం రాత్రి తొమ్మిది గంటలు దాటుతోంది. గోపాలన్ చేతిలో తెల్లని పట్టుచీర, మల్లెపూలు, సెంటు, అగరొత్తుల ప్యాకెట్స్ తీసుకుని ఆ గదిలోనికి ప్రవేశించాడు.

అవి చూసిన లక్ష్మి సరస్వతి క్షణం కొయ్యబారిపోయింది.

ఆశగా అతను ఆమె వేపే చూశాడు.

తన కోరిక తీరుతుందన్న ఆశతో గోపాలన్ వెనుదిరిగి తనగదికి వచ్చాడు.

సరిగ్గా ఓ పదినిముషాలలో ఆమె అతని గదిలోకి ప్రవేశించింది. ఆమె తెల్లని పట్టుచీరలో, అతి నాజూగ్గా పాలగ్లాసు చేతిలో పెట్టుకుని అతని దగ్గరకి నడచివస్తోంది.

అతను క్షణం తన కళ్ళను తనే నమ్మలేకపోయాడు. మరుక్షణం ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. ఆత్రుతగా ఆమె చేతిలో ఒక కవరు పెట్టాడు.

● ● ●

**ఆమె ఎప్పుడూ తన తల్లి చెబుతున్న పతివ్రతల కథలు వింటుండేది.**

● ● ●

ఆమె పాలగ్లాసు కవరు టిపాయి మీద పెట్టింది. అతను ఉద్రేకంలో ఆమెను కౌగిలించుకున్నాడు.

అతని శరీర స్పర్శ. నోటి నుంచి వస్తున్న బ్రాందీ వాసన ఆమె భరించలేకపోతోంది. తన శరీరం మట్టూ తేళ్ళు, జెర్రెలు పాకుతున్నట్టనిపించింది. అతన్ని విడిపించుకోవడానికి క్షణం పెనుగులాడింది.

అంతే ముసలాడు కుప్పలా నేలమీద కూలిపోయాడు.

జరిగిందానికి చింతించాలో, ఆనందించాలో ఎటూ తేల్చుకోలేని పరిస్థితి.

వెంటనే తేరుకొని అతడిని దగ్గరలో వున్న హాస్పటల్‌కి చేర్చింది. అతను అప్పటికే గుండె ఆగి మరణించినట్టు డాక్టరు ధృవీకరించాడు.

అతను చివరిసారిగా ఇచ్చిన కవరు చించి చూసి తెల్లబోయింది. అది అతని వీలునామా. తన తదనంతరం అతని ఆస్తి అంతా తనకే చెందేటట్లు రాశాడు.

తనకుదక్కిన ఆ ఇంటిని "ఎలియాన్స్ ఫ్రాంఛై" అకాడమీగా మార్చింది. తన పేరుకూడా మోడరన్‌గా వుండేట్టు "సర్సిలా" గా మార్చుకుంది.

అప్పుడప్పుడు తల్లిదండ్రుల జ్ఞాపకాలు ఆమెను కృంగదీస్తున్నాయి. వెళ్ళి చూసే ధైర్యం ఆమెకు లేకపోయింది.

అలా ఇరవై సంవత్సరాలు గడచిపోయాయి. తన అకాడమీకి ఎనలేని గుర్తింపు వచ్చింది.

భారతీయ చరిత్ర సంస్కృతులను ఫ్రెంచ్ భాషలోకి అనువదించమని ఫ్రాన్స్ దేశం నుంచి ఆమెకు ఆహ్వానం అందింది. సరస్వతీ కటాక్షం వుండన్న తన తండ్రి ఆశ ఈనాటికి నెరవేరింది.

సరిగ్గా ఆక్షణంలోనే తన అకాడమీలో ఫ్రెంచ్ నేర్చుకుంటున్న పవన్‌ని ఆమె గుర్తించింది.

అతడు భారతీయ చరిత్ర, సంస్కృతులలో

మాస్టర్ డిగ్రీ చేశాడు. ప్రస్తుతం డాక్టరేట్ కూడా చేస్తున్నాడు.

అతని అవసరం ఇప్పుడు తనకి ఎంతైనా వుంది. అలా వృత్తి పరంగా, దగ్గరైన పవన్, మానసికంగా, శారీరకంగా కూడా అనతికాలంలోనే ఆక్రమించుకున్నాడు.

పవన్ ఆమెమీద ఎన్నెన్నో ఆశలు పెంచుకుంటున్నాడు. ఇరవై నాల్గు గంటలూ శారీరక సుఖం కావాలంటాడు. ఇప్పటికే అతను తన చదువును పూర్తిగా అశ్రద్ధ చేశాడు.

ఆమె ప్రాజెక్ట్ కూడా ఇంకా ప్రాథమిక దశలోనే వుంది. అందుకే ఈ ప్రాపంచిక విషయాలన్నింటికీ దూరంగా వుండాలని తను నిర్ణయించుకుంది.

ఫ్రాన్స్ దేశం వెళ్ళి పోవాలి. అక్కడే తన శేష జీవితాన్ని గడిపేయాలి. తను అనుకున్న ప్రాజెక్టును అక్కడే పూర్తి చేయవచ్చుననుకుంది.

కాని పవన్ తనని పెళ్ళి చేసుకుంటావని వేధిస్తున్నాడు. ఇది ఎంతవరకు సమంజసం? అతని బంగారు భవిష్యత్తు ఏమికాను? అతని తల్లిదండ్రులు అతని మీద ఏర్పరచుకున్న ఆశలు ఏమికాను? కేవలం తను తన స్వార్థమే చూసుకుంటే పవన్‌ను పెళ్ళిచేసుకుని జీవితంలో చివరి అధ్యాయాన్ని సుఖసంతోషాలతో గడిపేయవచ్చు. కాని ముక్కుపచ్చలారని ఆ పసివాడి జీవితాన్ని వయసు మీద పడుతున్న తన జీవితంతో ముడిపెట్టుకోవడాన్ని లోకం హర్షిస్తుందా?

పవన్ రావడంతో ఉలిక్కిపడి ఆలోచలనుంచి తేరుకుంది పర్వీలా.

అతను ఇంకా ముభావంగానే వున్నాడు.

ఆరాత్రి ఇద్దరి మధ్య మాటలు లేనట్టు భారంగా గడచిపోయింది.

మరునాడు ఇద్దరూ బెంగుళూరు నుంచి మద్రాసు చేరుకున్నారు.

పవన్ నిర్ణయంలో ఏ మార్పులేదు. అతడు పిచ్చి వాడిలా తయారయ్యాడు.

**● ● ●**

**చివరికి ఒక అర్థరాత్రి తన అసలు రంగు చూపించి పారిపోయాడు.**

**● ● ●**

ఆమె గుండెను ఎవరో పిండినట్లయింది.

"రేపు ఉదయం 7 గంటలకు రెడీగా వుండు. మనిద్దరం గుడిలో పెళ్ళి చేసుకుందాం. ఆ తరువాత రిజిస్ట్రార్ ఆఫీసులో సంతకాలు చేద్దాం. నా మిత్రులంతా పెళ్ళికి వస్తున్నారు. నీకు కావలసిన వాళ్ళు ఎవరైనా వుంటే తెలియపరచుకో..." చివరి సారిగా హెచ్చరించి పవన్ వెళ్ళిపోయాడు.

అతని పెంకితనానికి ఆశ్చర్యపోయింది. అతనికి తన నిర్ణయంతో సంబంధంలేనట్టు తీర్మానించి వెళ్ళిపోయాడు.

జరిగే దేమిటో జరిగే తీరుతుంది. ఇప్పటినుంచే బాధపడడం అనవసరమనిపించింది.

బీరువా తెరిచింది. ఇరవై సంవత్సరాల క్రిందట పెళ్ళికూతురిగా శోభనం గదిలో అడుగుపెట్టే ముందు కట్టుకున్న తెల్లని చీర వెక్కిరిస్తూ కనిపించింది.

కసిగా చీరను అందుకుంది.

★ ★ ★

ఆరోజు ఎంతో ప్రశాంతంగా వుంది.

ఉదయపు గాలులు మరింత ఆహ్లాదకరంగా అనిపించసాగాయి.

ఉదయం ఏడు గంటల ప్రాంతంలో కారుదిగాడు పవన్.

అతను మెయిన్ హాలు దాటి బెడ్‌రూమ్ వైపు నడిచాడు. గుమ్మానికి పచ్చని మామిడి తోరణాలు వ్రేళ్ళాడుతున్నాయి. పూసలతో అల్లిన సుస్వాగతం అనే బోర్డు అతన్ని మరింతగా కవ్విస్తోంది.

ఆ మాత్రపు ఎడబాటుకే అతను తట్టుకోలేనట్టు గది తలుపులు త్రోసుకుని గదిలోకి ప్రవేశించాడు.

కొత్త పెళ్ళికూతురు శోభ ఆమె ముఖంలో కొట్టవచ్చినట్టుగా కనిపిస్తోంది.

కడిగిన ముత్యంలా ఆమె ముఖం.

అటువంటి ముత్యాలనన్నింటిని రంగరించి దాచిపెట్టిన తెల్లని ఆలి చిప్పలా ఆమె శరీరపు వంపు సొంపులను దాచలేక దాస్తున్నట్టు వున్న తెల్లని పట్టుచీర.

ఆమె కాళ్ళకు పారాణి, నుదుట బాసికం, గోళ్ళకు ఎర్రటి గోరింటాకు. మెడలో ముత్యాల హారం. బుగ్గన చిన్నపాటి నల్లని చుక్కతో ఆదమరచి నిదురపోతోందామె.

ఆ భంగిమలో అతనికి క్రొంగొత్త అందాలు గోచరించాయి. చప్పుడు చేయకుండా ఆమెను సమీపించి ఆమె పెదాలతో తన పెదాలను కలిపాడు.

అంతే కరెంట్ షాక్ తిన్న వ్యక్తిలా క్షణం కొయ్యబారిపోయాడు. అప్పటికే ఆమె చనిపోయింది.

"పవన్ ఈ సమస్యకు పరిష్కారం ఇదే! నువ్వు జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నాను..."

పర్వీలా

టేబిల్ మీద ఆమె రాసిన కాగితం గాలికి రెపరెపలాడుతోంది.

ఆ గదిలో చలన రహితంగా మిగిలిపోయాడు పవన్. ◆



## ప్రేమ విహారం

"రుషీ కపూర్, జూహీ చావ్లాలు' లక్కీ జంటగా, లవ్‌లీ జంటగా మారిపోయారు. 'బోల్ రాధా బోల్' చిత్రం హిట్టయిన తరువాత ఇద్దరూ కలిసి 10 చిత్రాలు ఒప్పుకున్నారట. వారిద్దరి మధ్యా గాఢంగా ప్రేమ చోటు చేసుకొందట. ఆ మధ్య ఊటీలో ఒక షూటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా ఇద్దరు కారులో మాయమయ్యారు. రాత్రంతా యూనిట్ వైటింగ్. ఆ మర్నాడు కులాసాగా కలిసి వచ్చారట!